www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 27 నవంబర్ 2023
5
తిరుపతి

ప్రభుత్వ బడులను రక్షించుకుందాం..

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు పిలుపు

సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు

ప్రజాశక్తి- పుత్తూరుటౌన్

విద్యారంగ సంస్కరణల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక పాఠశాల వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తోందని, ప్రాథమిక పాఠశాలలను పరిరక్షించునే బాధ్యత సమాజంతోపాటు ఉపాధ్యాయులు తీసుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లా 49వ కౌన్సిల్ సమావేశాలు పుత్తూరు కేంద్రంలో జివిఆర్ కన్వెన్షన్‌లో జరిగాయి. ఈ సమావేశానికి యుటిఎఫ్ తిరుపతి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ కౌన్సిల్ సమావేశాన్ని ప్రారంభం అనంతరం యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యారంగ సంస్కరణలు ప్రభుత్వ విద్యకు అభివద్ధి చేస్తోందని, నాణ్యమైన విద్య, సబ్జెక్టు టీచర్లు మూడో తరగతి నుండే బోధిస్తామని, ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెడుతున్నామని అంతర్జాతీయ విద్యార్థిగా తయారు చేస్తామని ప్రభుత్వం గొప్పలు చెప్పిందని అన్నారు. అయితే ఆచరణలో ఇవేవీ నెరవేరకపోగా, ప్రభుత్వ పాఠశాల నుంచి విద్యార్థులు వలస పోతున్నారని తెలిపారు. ప్రభుత్వం బడులు సుందరంగా ఉన్నా, పిల్లలు ప్రైవేటు బడికి ఎందుకు వెళుతున్నారో సమీక్ష చేసుకోకుండా, ఆ తప్పును ఉపాధ్యాయులు మీద నెట్టి, వాళ్ళను మానసిక వేధింపులకు గురిచేయడాన్ని మానుకోవాలని డిమాండ్ చేశారు. నిరంతరం పర్యవేక్షణ పేరుతో ఆర్థిక దొంగలు లాగా ఉపాధ్యాయులపై ఛార్జిషీట్ పెట్టి ఇంక్రిమెంట్లు కట్ చేస్తున్నటువంటి దారుణంపై తూర్పారబట్టారు. ఇలా ఛార్జి మెమోలు ఉపసంహరించుకోకపోతే ఉద్యమాలు చేస్తామని తెలియజేశారు. ఈ రాష్ట్రంలో 14వేలు ఏకోపాధ్యాయ పాఠశాలలు, యూపీ పాఠశాలలో, ఉన్నత పాఠశాలలో ఎన్రోల్మెంట్ తగ్గడం వాస్తవం కాదా అన్నారు. అలాగే ఉపాధ్యాయులను బోధన పనికే వినియోగించకుండా, బోధనేతర పనులకే ఉపయోగించుకోవడం వాస్తవం కాదా...అని ప్రశించారు. ఎలాంటి భౌతిక పరిస్థితులను పట్టించుకోకుండా ఒక్క ఉపాధ్యాయులను మాత్రమే బాధ్యులు చేసి శిక్షించడం సరికాదని చెప్పారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు స్నేహపూరిత వాతావరణంలో విద్యార్థులకు పాఠాలు బోధించే విధంగా వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు సమాజంతో కలిసి రక్షించుకునేటువంటి బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకోవాలని, అవసరమైతే ఒక గంట అదనంగా పాఠశాలలో పిల్లల స్థాయిని పెంచడానికి వినియోగించాలని కోరారు. పాతపెన్షన్ ఇస్తానన్న వారికి మాత్రమే 2024 ఎన్నికల్లో ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ మాట్లాడుతూ మాతభాషలో ప్రాథమిక విద్య ఉండాలని మానసిక శాస్త్రవేత్తలు పదేపదే చెప్తున్న, దాన్ని పెడచెవి పెట్టి ఇంగ్లీష్ మీడియంలోకి మార్చటమే కాకుండా, సిబిఎస్ఈ, బైజుస్, టోఫెల్ సిలబస్, ఐబీ అని రోజుకో కొత్త సంస్కరణ తీసుకొచ్చి, విద్యారంగాన్ని గందరగోళాన్ని గురిచేస్తున్నారని విమర్శించారు. కనుక ప్రాథమికస్థాయిలో మాతభాషలోని విద్య ఉండాలని చెప్పిన కొఠారి కమిషన్ అభిప్రాయాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి టి.రఘుపతి రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి రాబోయే ముందు సిపిఎస్‌ని రద్దుచేసి పాత పెన్షన్ ఇస్తానన్న ప్రభుత్వం మాట తప్పి మరొక గ్యారంటీ లేని జిపిఎస్ విధానాన్ని ముందుకు తెచ్చిందని, ఈ దేశంలో అత్యంత గొప్ప పథకం అని ప్రచారం చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలియజేశారు. ఇప్పటికైనా జిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. అలాగే సిపిఎస్ రద్దు ఉద్యమంలో పాల్గొన్న ఉపాధ్యాయుల మీదపెట్టిన అక్రమ కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్.నాయుడు మాట్లాడుతూ యూటీఎఫ్ ఉద్యమాలకు దిక్సూచిగా వ్యవహరిస్తుందని, నిరంతరం పోరాటాల ద్వారా ఎన్నో హక్కులు సాధించుకున్నామని, ఈహక్కులన్నీ కాలరాయబడుతున్నాయని, భవిష్యత్తులో హక్కులను కాపాడుకునేందుకు యూటీఎఫ్ చేసే పోరాటాలలో ఉపాధ్యాయులు కదిలి రావాలని పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లా డీఈవో శేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో క్రియాశీలకంగా వ్యవహరించే యుటిఎఫ్ అభినందించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం కోసం మీ వంతు కషి చేయాలని, అలాగే ప్రభుత్వం అందిస్తున్న పథకాలు విద్యార్థులకు సక్రమంగా అందుబాటులోకి వచ్చేటట్లు మీరు కషి చేయాలని ఉపాధ్యాయులు కోరారు. సిఐటియు రాష్ట్ర సహాధ్యక్షులు కె.మురళి మాట్లాడుతూ ఈరోజు దేశంలో రాజకీయ పరిస్థితులు వేగవంతంగా మారిపోతున్నాయని, మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ రాజకీయ లబ్ధి పొందాలని చూసే పార్టీలను దూరంగా ఉంచాలని చెప్పి ఉపాధ్యాయులను కోరారు. హక్కుల కోసం నిలబడే వారిని, ప్రశ్నించే వారిని దేశ ద్రోహులుగా చిత్రించే వాతావరణం కనిపిస్తుందని, ఈ చర్యలను ప్రభుత్వాలు మానుకోవాలని తెలియజేశారు. నియంతత్వ పోకడలు ఎల్లకాలం సాగవని ప్రజాతంత్ర హక్కులని కాపాడుకునే దానికోసం ఉపాధ్యాయులు నడుం బిగించాలని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవరాల నిర్మల, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రెడ్డి, నాయకులు శేఖర్, కందల శ్రీదేవి, సూర్యప్రకాష్, రమేష్ నాయుడు, జిల్లా కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రధానికి ఘనస్వాగతం

- తిరుమలకు చేరుకున్న మోదీ
- అడుగడుగునా నిఘా..
- ఎస్‌పిజి కంట్రోల్‌లో తిరుమల, తిరుపతి
- నేడు శ్రీవారి దర్శనం
- ఘనస్వాగతం పలికిన గవర్నర్, సిఎం

ప్రధాని మోదీకి వెంకటేశ్వరస్వామివారి పటాన్ని అందజేస్తున్న సిఎం, గవర్నర్

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

తిరుపతి- తిరుమల రెండురోజుల పర్యటనలో భాగంగా భారత ప్రధాని నరేంద్రమోదీ ఆదివారం రాత్రి 7.35గంటలకు తిరుపతి ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. ప్రధానికి ఎపి గవర్నర్ అబ్దుల్ నజీర్ అహ్మద్, సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ నుంచి ప్రధాని రోడ్డుమార్గం గుండా తిరుమలలోని రచన అతిథి గృహానికి 8.25గంటలకు చేరుకున్నారు. టిటిడి అధికారులు ప్రత్యేక బస ఏర్పాట్లు చేశారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో తిరుమల, తిరుపతిని రెండురోజుల పాటు ఎస్‌పిజి కంట్రోల్‌కి తీసుకున్నారు. ప్రధాని పర్యటన సందర్భంగా మూడువేల మంది భద్రతా సిబ్బంది బందోబస్తు, అడుగడునా భద్రతా ఏర్పాట్లు చేశారు. సోమవారం ఉదయం 10.20గంటలకి ప్రధాని శ్రీవారిని దర్శించుకుంటారు. దాదాపు అరగంటపాటు శ్రీవారి ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. ఆయన వెంట ఎపి గవర్నర్ ఉన్నారు. శ్రీవారి దర్శన అనంతరం ప్రధాని 12గంటలకు తిరుపతి ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక నావికాదళ విమానంలో బయలుదేరి తెలంగాణ ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నారు. తిరుమల రచన గెస్ట్ హౌస్ వద్ద స్వాగతం పలికిన వారిలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఈవో ధర్మారెడ్డిలు ఉన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్‌లకు ఘనస్వాగతం

భారత ప్రధాని నరేంద్ర మోదీకి స్వాగతం పలకడానికి ఆదివారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కి ఘనస్వాగతం లభించింది. డిప్యూటీ సీఎం నారాయణస్వామి, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఎంపీలు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, డాక్టర్ గురుమూర్తి, రెడ్డెప్ప, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, తిరుపతి నగర మేయర్ డాక్టర్‌శిరీష, శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, వరప్రసాద్ రావు, ఆదిమూలం, వెంకటే గౌడ, జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి, జెసి డికె బాలాజీ, డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి, తిరుపతి ఎస్పి పరమేశ్వర రెడ్డి, అనంతపురం ఎస్పీ అన్బు రాజన్, నగరపాలక కమిషనర్ హరిత, నగర డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, ఆర్డీవోలు నిశాంత్ రెడ్డి, చంద్రముని, రవి శంకర్‌రెడ్డి, తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి స్వాగతం పలికిన అనంతరం తిరుగు ప్రయాణం కానున్నారు.

సిపిఎం, సిపిఐ నాయకులు అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలు

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తిరుమలకు విచ్చేస్తున్న సందర్భంగా ఆదివారం ఉదయం నుంచే సిపిఎం నాయకులను పోలీసుల అక్రమంగా అరెస్టు చేయడం, గృహనిర్బంధంలో ఉంచడాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఖండించారు. ఆదివారం ఉదయం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజును హౌస్ అరెస్ట్ చేసి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళికి షాడో పార్టీని ఏర్పాటు చేశారు. అలాగే డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.జయచంద్ర, జిల్లా అధ్యక్షులు ఎం.నరేంద్ర, నాయకులు టి.సుబ్రమణ్యం, ఎం.మాధవ్‌లను సిపిఎం జిల్లా కార్యాలయంలో పోలీసులు నిర్బంధించారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సుమన్‌ను తిరుచానూరులో, అలిపిరి వద్ద ఉంటున్న ఆర్.లక్ష్మిని హౌస్ అరెస్ట్ చేశారు. వెంకటగిరిలో చెంగయ్యను, పుత్తూరులో వెంకటేశులను అరెస్ట్ చేశారు. విభజన హామీలను, ప్రత్యేకహోదాను ఇవ్వని నరేంద్ర మోదీ అక్రమ అరెస్టులతో పర్యటన చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఏడు కొండలవాడ సాక్షిగా ప్రత్యేకహోదా ఇస్తామని ప్రకటన చేసిన నరేంద్ర మోదీ, రాష్ట్రానికి ద్రోహం చేసి ఏముఖం పెట్టుకొని తిరుమలకు విచ్చేస్తున్నారని ప్రశ్నించారు. తిరుపతి అభివద్ధిని అడుగడుగునా బిజెపి అడ్డుకుంటుందని విమర్శించారు. బిజెపి తీరును ఎండగట్టాలని పిలుపునిచ్చారు.

పోలీసుల నిర్బంధంలో సిపిఎం నాయకులు

రేణిగుంటలో 'మోదీ గో బ్యాక్' సిపిఎం నాయకుల నిరసన

దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం సాయంత్రం తిరుపతి రానున్న సందర్భంగా ప్రత్యేక హోదా, విభజన హామీలు, కష్ణా జలాల విషయంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి చేసిన ద్రోహానికి నిరసనగా మోదీ గో బ్యాక్ అంటూ నల్ల చొక్కాలు- బ్యానర్లతో సిపిఎం, సిపిఐ నాయకులు నిరసన తెలిపారు. దీంతో సిపిఎం మండల కార్యదర్శి కె.హరినాథ్, నాయకులు వెంకట రమణ, సెల్వరాజ్, శివానందం, నరసింహారెడ్డి, సిపిఐ నాయకులు తులసీ రాజన్‌లకు అరెస్టు చేసి రేణిగుంట పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు.

బుచ్చినాయుడు కండ్రిగలో సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్యను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

సీమాంధ్రకు ద్రోహం చేసిన మోదీ గో బ్యాక్

సిపిఎం జిల్లా నేత కందారపు మురళి

పుత్తూరు టౌన్: సీమాంధ్రకు ద్రోహం చేసిన మోదీ గో బ్యాక్ అని సిపిఎం జిల్లా నేత కందారపు మురళి నిరసన తెలిపారు. పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కందారపు మురళి, పట్టణ కార్యదర్శి వెంకటేష్, పెరుమాళ్ మాట్లాడుతూ 2014 తిరుపతి తారకరామా స్టేడియంలో వెంకటేశ్వరస్వామి సాక్షిగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాయలసీమ ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజీ, అమరావతి రాజధానికి నిధులు ఇస్తానన్న నరేంద్ర మోదీ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా, విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ చేసి ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని వాపోయారు. ఇప్పుడు తెలంగాణలో అధికారంలోకి రావడానికి కష్ణా జలాల పునఃపంపిణీపై నోటిఫికేషన్ ఇచ్చి ఆంధ్ర రాష్ట్రానికి అందులో రాయలసీమకు తీవ్ర అన్యాయం చేశారని తెలిపారు. 9 సంవత్సరాల తరువాత తిరుపతికి రావడానికి మోదీకీ సిగ్గుండాలని అన్నారు. కమ్యూనిస్టులు మోదీనీ అడ్డుకుంటామని జగన్‌రెడ్డికీ భయం పుట్టి తెల్లవారు జామున కమ్యూనిస్టులను హౌస్ అరెస్టులు చేయించారని అన్నారు. అక్రమ అరెస్టులతో ప్రజాఉద్యమాలను ఆపలేరని, కచ్చితంగా వచ్చే ఎన్నికలలో రెండు పార్టీలకు బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

ఆంధ్ర ద్రోహి మోదీ తిరుపతికి వచ్చే అర్హత లేదు..

సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి

ఆంధ్ర ద్రోహి నరేంద్ర మోదీ తిరుపతికి వచ్చే అర్హత లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి హెచ్చరించారు. నరేంద్ర మోదీ 26, 27 తేదీలలో తిరుపతికి వస్తున్న సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నరేంద్ర మోదీని ఎక్కడ అడ్డుకుంటామని వామపక్ష పార్టీ నాయకులను ఆదివారం ఉదయం నుంచే హౌస్ అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. హౌస్ అరెస్టుల్లో అయిన వారిలో సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్న పెంచలయ్య, రాధాకష్ణ, కుమార్ రెడ్డి, నగర కార్యవర్గ సభ్యులు ఎన్‌డి.రవి, రామకష్ణ ఉన్నారు.

అంబేద్కర్ ఆశయాలను బతికిద్దాం

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి

భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీనుల ఆశా జ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను సజీవంగా బతికించుకునేందుకు అందరూ నడుం కట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య పిలుపునిచ్చారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. పాలక ప్రభుత్వాలు అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నాయని విమర్శించారు. మోదీ పాలనలో రాజ్యాంగానికే కాదు, దేశ ప్రజాస్వామ్యానికే ముప్పు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన సామాజిక బాధ్యత అందరిపై ఉందన్నారు. నాయకులు గంధం మణి, పెనగడం గురవయ్య, నాగరాజు, రమణయ్య పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయం కమ్యూనిస్టులే..

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి: ప్రమాదంలో పడ్డ దేశభవిష్యత్తు, లౌకికవాదం, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఏకైక రాజకీయ ప్రత్యామ్నాయం కమ్యూనిస్టులేనని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య అన్నారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో ఆదివారం శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల ముఖ్య నేతల స్టడీ సర్కిల్ జరిగింది. ఈ సందర్భంగా ఈ నెల 19న విజయవాడలో నిర్వహించిన ప్రజారక్షణ భేరి సభ ముఖ్య ఉద్దేశాలు, ప్రజాప్రణాళికపై చర్చించడం జరిగింది. మోదీ పాలనలో దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి కార్పొరేట్లకు కాపు కాయడమే మోదీ పని అని విమర్శించారు. మోదీ పాలనలో రైతులు, కార్మికులు, ఉద్యోగులు, సామాన్యుల జీవితాలు రోడ్డున పడ్డాయని వాపోయారు. మతవిద్వేష రాజకీయాలు చేస్తూ రాజ్యాధికారం దక్కించుకోవడమే బీజేపీ ప్రధాన అజెండా అని ఆరోపించారు. కేరళ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుని తక్కిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు మోదీకి వ్యతిరేకంగా పాలన సాగించాలని సూచించారు. గంధం మణి, పెనగడం గురవయ్య, రమణయ్య, నాగరాజు, వెలివేంద్రం తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయూలో మలి విడత

పిజి అడ్మిషన్స్ తేదీ పొడిగింపు

ప్రజాశక్తి - క్యాంపస్ : ఎస్వీయూలో మలి విడత పిజి అడ్మిషన్స్ తేదీ పొడిగించినట్లు డిఓఏ డైరెక్టర్ ఆచార్య మురళి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయంలో ఈనెల 21వ తేదీ నుంచి పీజీ అడ్మిషన్స్ రెండవ, చివరి విడత సర్టిఫికేషన్ వెరిఫికేషన్ జరుగుతున్న విషయం విధితమే. ఈ కార్యక్రమాన్ని మరో రెండు రోజులు పొడిగిస్తున్నట్లు డివోఏ డైరెక్టర్ ఆచార్య మురళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27,28 తేదీలలో కూడా విద్యార్థులు డిఓఏ కార్యాలయంలో తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో రిపోర్టు చేయవచ్చుని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి ఆదేశాల మేరకు మరో రెండు రోజులపాటు వెరిఫికేషన్ కార్యక్రమాన్ని పెంచుతున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

ఎండియు వాహనాలకు జీపీఎస్

- నివేదిక సిద్ధం చేస్తున్న అధికారులు
- వృథా ఖర్చు అంటున్న నిపుణులు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

ఇంటింటికీ రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్న ఎండియు (మొబైల్ డెస్పెన్సింగ్ యూనిట్లు) వాహనాలకు త్వరలో జీపీఎస్ పరికరాలు అమర్చనున్నారు. ఇంటి వద్ద కాకుండా వీధుల్లో సరుకుల పంపిణీపై ప్రజల నుంచి తీవ్రవ్యతిరేకత వస్తుండటంతో దిద్దుబాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ప్రతినెలా 1 నుంచి 15వ తేదీ వరకు వాహనాల ద్వారా ప్రజలకు సరుకులు అందిస్తున్నారు. వీధుల్లోకి ఎండియు వాహనం వచ్చిన సమయంలో కార్డుదారులు అందుబాటులో లేకపోతే ఇక రెండోసారి వాహనం ఆ ప్రాంతానికి రావడం లేదు. దీంతో చాలా మంది పేదలు రేషన్ సరుకులు తీసుకోలేకపోతున్నారు. దీనికి ప్రతినెలా పంపిణీ జరుగుతున్న సరుకుల శాతమే నిదర్శనం.

అక్టోబర్, నవంబర్ నెలల్లో సుమారు 80 శాతం మాత్రమే సరుకుల పంపిణీ జరిగింది. మిగిలిన 11 శాతం మంది పేదలకు సరుకులు అందడం లేదు. ఎండియు ఆపరేటర్లు ఇష్టానుసారం సరుకులు పంపిణీ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సరుకుల పంపిణీ తీరును పర్యవేక్షించే నాథుడు లేదని కార్డుదారులు ఆరోపిస్తున్నారు.

జిల్లాలోని పలు మండలాల్లో మండల సరఫరా అధికారులు ఉన్నా డిఎస్‌ఓ కార్యాలయంలో, ఎన్నికల విధుల్లో ఉంటున్నారు. దీంతో కొన్ని మండలాల్లో ఒక ఎంఎస్‌ఓ చొప్పున సేవలందిస్తున్నారు. ఈ నేపథ్యంలో రేషన్ సరుకులు పంపిణీపై పర్యవేక్షణ దాదాపు కొరవడింది. ఈ సమస్యను అధిగమించడానికి ఎండియు వాహనాలకు జీపిఎస్ పరికరాలు అమర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆయా వాహనాల ద్వారా నెలలో ఎన్నిక ప్రాంతాల్లో సరుకులు పంపిణీ చేస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి బట్వాడాకు అవకాశల్లేని ప్రాంతాలెన్ని ఉన్నాయనే వివరాలను ఈఎల 25వ తేదీన సమర్పించారు. పౌరసరఫరాల శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి జిల్లా పౌరసరఫరాల అధికారి కార్యాలయానికి ఉత్తర్వులు రావడంతో అధికారులు చర్యలు చేపడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా తిరుగుతున్న సుమారు ఆరు వందల ఎండియు వాహనాల వివరాలను సేకరిస్తున్నారు.

నివేదిక సిద్ధం చేస్తున్నాం..

ఎండియు వాహనాలకు జిపిఎస్ పరికరాలు అమర్చడానికి జిల్లాలో పరిస్థితిపై ఉన్నత అధికారులు నివేదిక కోరారు. దీనిపై కసరత్తు చేస్తున్నాం కొత్త సంవత్సరంలో ఈ విధానం అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. సరకుల పంపిణీ మరింత పటిష్టంగా చేయడానికి కొత్త పరికరాలు అమర్చనున్నారు. జీపీఎస్‌తో అనుసంధానమైన తర్వాత జిల్లా కార్యాలయం, రాష్ట్ర కార్యాలయానికి ఆయా వాహనాలు ఎక్కడెక్కడ ఉన్నాయో తెలుస్తుంది. తద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, ఇంటింటికీ సరుకుల పంపిణీ మరింత మెరుగ్గా పూర్తిచేయాలనే లక్ష్యమని జిల్లా పౌరసరఫరాల అధికారులు అంటున్నారు.

వృధా ఖర్చు..

ఎండియూ వాహన వ్యవస్థను తీసుకువచ్చి రేషన్ పంపిణీని అస్తవ్యస్తం చేశారనే విమర్శలు తీవ్రంగా ఉన్నాయి. సజావుగా నడుస్తున్న రేషన్ వ్యవస్థను కమీషన్ల కోసం నిర్వీర్యం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రజాధనాన్ని వృధాచేసి, వాహనాల కొనుగోలులో కమీషన్లు కొట్టేశారనే విమర్శనాలు ఉన్నాయి. గతంలో చౌక దుకాణాల వద్ద నెలలో అన్ని రోజులు సరుకులు ఇచ్చేవారు. కూలీ పనులకు వెళ్లేవారు; ఇతరత్రా పనులపై ఎక్కడికైన వెళ్లిన్నా వారు నెలలో తమకు అనుకూలమైన రోజుల్లో డీలర్ల నుంచి సరుకులు తెచ్చుకునే వారు. అయితే ఎండియూ వ్యవస్థ వచ్చాక పేదలకు పూర్తిస్థాయిలో సరుకులు అందడం లేదు. ప్రస్తుతం జిపిఎస్ పరికరాలు అమర్చుతామంటున్నారు. ఒక్కో పరికరానికి గరిష్టంగా రూ.0వేలు కేటాయించే అవకాశం ఉందని తెలిసింది. ఇదికూడా దోపిడీనే అని నిపుణులు అంటున్నారు. వృథా ఖర్చు తప్ప జీపిఎస్ వల్ల ఎలాంటి లాభం ఉండదని అంటున్నారు.

శ్రీవారి ఆలయంలో వైభవంగా కార్తీక దీపోత్సవం

తిరుమలలో రద్దీ సాధారణం

ప్రజాశక్తి- తిరుమల

తిరుమలలో నేడు భక్తుల సంఖ్య సాధారణంగానే ఉంది. అదివారం అయినా పెద్దగా భక్తుల దర్శనం లేదు. పెళ్లిళ్ల సీజన్ కావడంతో పాటు కార్తీక మాసం కూడా కావడంతో తిరుమలలో భక్తుల రద్దీ తక్కువగా ఉంది. అలాగే పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కేరళలో భారీ వర్షాలు కురుస్తుండటం కూడా తిరుమలలో భక్తుల రద్దీ తగ్గడానికి కారణమని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు చెబుతున్నారు. సాధారణంగా వీకెండ్‌లో తిరుమల భక్తులతో కిటకిటలాడుతుంటుంది. ఆదివారం తిరుమల శ్రీవారి దర్శనం సులభంగా లభిస్తుంది. వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లోని కేవలం 9 కంపార్ట్‌మెంట్లలోనే భక్తులు శ్రీవారి దర్శనం కోసం వేచి ఉన్నారు. ప్రధాని రాకతో భక్తులను వేచియుంచకుండా దర్శనానికి అనుమతించారు.

వేడుకగా కార్తీక దీపోత్సవం

తిరుమల శ్రీవారి అలయంలో ఆదివారం రాత్రి కార్తీక దీపోత్సవం వైభవంగా జరిగింది. శ్రీవారికి సాయంకాల కైంకర్యాదులు, నివేదనలు పూర్తయిన తరువాత ఈ దీపోత్సవాన్ని కన్నుల పండుగగా చేపట్టారు. ఇందులో భాగంగా సాయంత్రం 5 గంటలకు దీపోత్సవం ప్రారంభమైంది. మొదట శ్రీ యోగ నరసింహస్వామి ఆలయం ప్రక్కనవున్న పరిమళం అర దగ్గర 100 కొత్త మూకుళ్ళలో నేతి వత్తులతో దీపాలను వెలిగించారు. తదుపరి వీటిని ఛత్రచామర, మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా విమాన ప్రదక్షిణం చేస్తూ, ఆనందనిలయంలో శ్రీవారికి హారతి ఇచ్చారు. ఆ తర్వాత గర్భాలయంలో అఖండం, కులశేఖరపడి, రాములవారి మేడ, ద్వారపాలకులు, గరుడాళ్వారు, వరదరాజస్వామి సన్నిధి, వకుళమాత, బంగారుబావి, కల్యాణమండపం, సభేరా, తాళ్లపాక వారి అర, భాష్యకారుల సన్నిధి, యోగనరసింహస్వామి, విష్వక్సేనులు, చందనం అర, పరిమళం అర, వెండివాకిలి, ధ్వజస్తంభం, బలిపీఠం, క్షేత్రపాలకుల సన్నిధి, తిరుమలరాయ మండపం, పూలబావి, రంగనాయక మండపం, మహాద్వారం, బేడి ఆంజనేయస్వామి, శ్రీవరాహస్వామి ఆలయం, స్వామి పుష్కరిణి వద్ద సుమారుగా 100 నేతిజ్యోతులను మంగళవాయిద్యాల నడుమ ఏర్పాటు చేశారు. తిరుమల పెద్దజీయర్ స్వామి, ఈవో ఏవి.ధర్మారెడ్డి, శ్రీవారి ఆలయ ప్రధానార్చకుల్లో ఒకరైన వేణుగోపాల దీక్షితులు, డిఎల్వో వీర్రాజు, ఆలయ డెప్యూటీ ఈఓ లోకనాథం, విజివో నందకిషోర్ ఇతర అధికారులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

విద్యార్థుల హక్కుల కోసం పోరాడుదాం : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: విద్యార్థుల సమస్యలు, అందరికీ విద్య అందే వరకు విద్యార్థులను ఐక్యం చేసి పోరాడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాధవ్‌కష్ణ పిలుపునిచ్చారు. ఎస్వీ నగర మహాసభలు యశోదనగర్‌లోని వేమనవిజ్ఞాన కేంద్రంలో జరిగాయి. మహాసభలును ఉద్దేశించి మాధవకృష్ణ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యరంగాన్ని ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్తూ పేద, మధ్య, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తిరుపతి స్మార్ట్ సిటీ నగరం అన్నది పేరుకే తప్ప హాస్టల్ విద్యార్థుల సమస్యలు ఎక్కడికి అక్కడే ఉన్నాయాని అన్నారు. ప్రభుత్వ ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులను కేవలం ఒక సంవత్సరం మాత్రమే వసతి కల్పించి, ద్వితీయ సంవత్సరం నుంచి బయటకు పంపిస్తున్నారని, బయట రూమ్‌రెంట్ కట్టుకోలేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. అలాగే మాజీ నాయకులు సుబ్రమణ్యం మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై నిస్వార్థంగా పోరాడేది దేశంలో అత్యంత పెద్దసంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భగత్ రవి, జిల్లా ఉపాధ్యక్షులు అక్బర్, అశోక్, నగర నాయకులు రవి, ప్రసాద్, శివ మల్లి తదితరులు పాల్గొన్నారు.

ఫల సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు పొంకా మల్లికార్జున్ రెడ్డి సహాయంతో ఆదివారం ఫల సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్ర శేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవరచు కోవా లన్నారు. దాతల సహకారంతో సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. దాతల సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్ర మంలో ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు వాకాటి రామ్మోహన్ రావు, పీడీ కరిముల్ల, థియేటర్(ఎక్జిక్ డీపార్ట్ మెంట్), వాచ్ షాప్ రాము, శీను, ఆక్వా రమేష్, కృష్ణ రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసర సరుకులు అందిస్తున్న దాతలు

యమునకు డాక్టరేట్

ప్రజాశక్తి-పాకాల: పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం విద్యార్థిని యమున డిజైన్ టన్స్, మెప్పులింగ్ లో డాక్టరేట్ పొందినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ జీవనజ్యోతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగ పరిశోధక విద్యార్థిని అయిన యమున ప్రొఫెసర్, హెచ్ఓడీ ఉషారాణి ఆధ్వర్యంలో డాక్టరేట్ పొందా రన్నారు. డిజైన్ టన్స్, మెప్పులింగ్ వర్షన్ మాడలింగ్ మెథడ్స్ ఐఆర్ మల్టీకోల్డ్ ఎన్విరాన్మెంట్స్ యూసింగ్ డీప్ లర్నింగ్ టెక్నిక్స్ అనే అంశంపై పరిశోధనా గ్రంథం సమర్పించినందుకు ఈడాక్టరేట్ ప్రదానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ జ్యోతి డైరెక్టర్ ఆఫ్ ఎగ్జామినేషన్ తెలిపారు.

బీసీలపై దాడులు అన్యాయం: టిడిపి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్రవ్యాప్తంగా ఎన్నడూ లేని విధంగా వెనుకబడిన సామాజిక వర్గాలపై అధికార పార్టీ దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేస్తోందని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన 74 మందిని జగన్ సర్కార్ అతి క్రూరంగా హత్య చేయించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా బీసీలను వెన్ను విరుస్తున్న జగన్ పుస్తకాన్ని ఆవిష్కరించామన్నారు. ఈ కార్యక్ర మంలో బీసీ నాయకులు జగన్నాథం, 'పెరు మాళ్ మధు, శ్రీరాములు, ఆముదాల తులసీ దాస్, మనోహర్ ఆచారి పాల్గొన్నారు.

ఘనంగా పిల్లారి బత్తినయ్య జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు, బాలాజీ హోమ్ నీడ్స్ అధినేత పిల్లారి బత్తినయ్య జన్మ దిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని నగరి వీధిలో ఉన్న బాలాజీ హోమ్ నీడ్స్ లో మిత్రులు, పెద్దల సమక్షంలో బత్తినయ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా బత్తినయ్య మాట్లాడుతూ మిత్రులు, పెద్దలందరి ఆధ్వర్యంలో తన జన్మదినాన్ని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పిల్లారి ఫౌండేషన్ వ్యవస్థాపకులు దుర్గాప్రసాద్ ఆశయాల సాధన కోసం తనవంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని స్పష్టం చేశారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ మ్యాగీ క్లారా, సీనియర్ అడ్వకేట్ ముని ప్రసాద్, చెలికం వీర రాఘవరెడ్డి, పుధూరు జనార్దన్ రెడ్డి, సున్నపు లక్ష్మణ రెడ్డి, పిల్లారి నాగరాజు, సిద్ధారెడ్డి, భరత్ రాజారెడ్డి, మహమ్మద్ పాల్గొన్నారు.

వెండి కవచం వితరణ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : స్థానిక బహుదూర్ పేట నల్లగంగమ్మ ఆలయానికి ఆదివారం హైదరా బాదు కు చెంది హేమంత్, జయప్రకాశ్‌కు టుం బం రూ.26 వేలు విలువ జేసే వెండి కవచంను విరాళంగా అందించారు. కవచాన్ని ఆలయ ఛైర్మన్ కంఠా రమేష్ కు అందజేసి ఉత్సవాల సమయంలో అమ్మవారికి అలంకరించాలని కోరారు. అనంతరం దాతలకు అమ్మవారి దర్శనం చేయించి, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పోతురాజు నారాయణ, కొట్టె అనిల్, ప్రదీప్, దిలీప్ కుమార్, కపిల్ పాల్గొన్నారు.

వెండి కవచంను ఆలయ ఛైర్మన్ రమేష్‌కు అందిస్తున్న దాత

టీఆర్‌సిఎంఏ అధ్యక్షునిగా రమేష్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి టెక్స్ టైల్స్ అండ్ రెడీమేడ్ క్లాత్ మర్చంట్ అసో సియేషన్ నూతన అధ్యక్షుడిగా పేర్ల రమేష్ బాబు నియ మితులయ్యారు. పట్ట ణం లోని భరద్వాజ తీర్థంలో ఆదివారం శ్రీకాళహస్తి టెక్స్ టైల్స్ అండ్ రెడీమేడ్ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షులుగా పేర్ల రమేష్ బాబు, ఉపాధ్యక్షులుగా దొంతు వెంకట సుబ్రమణ్యం, కార్యదర్శిగా స్వరూప్, ఉపకార్యదర్శిగా గంజి వెంకటేష్, సహ ఉపకార్యదర్శిగా గంజి మునికృష్ణ, కోశాధికారిగా ముచ్చేలి కార్తీక్, పీఆర్వోలుగా సుమంత్ కుమార్, బండారు పార్థసారథిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తీశ్వరాలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజనంలో భాగంగా పేదలకు అన్నదానం చేశారు.

కార్తీక వన మహోత్సవాన్ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా గూడూరులో డిసెంబర్ 10వ తేదీన గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగే కార్తీక వన మహోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం ఛైర్మన్ శ్యామల ఈశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ఏఎంపుత్తూరులో ఆదివారం గౌడ సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. గూడూరులో ఈ ఏడాది కార్తీక వన మహోత్సవాన్ని నిర్వహించాలని సమావేశం తీర్మానించింది. భాస్కర్ గౌడ్, నాగేశ్వరావు, ప్రభాకర్ గౌడ్, కోటి గౌడ్, చంద్రయ్య గౌడ్ పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులుగా పురుషోత్తం గౌడ్, గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా తిరుకాల పురుషోత్తం గౌడ్ ఎన్నికయ్యారు. ఆ సంఘం ఛైర్మన్ శ్యామల ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. సహాయ అధ్యక్షులుగా మోహన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నారాయణ స్వామి గౌడ్, రాజశేఖర్ గౌడ్ లు నియమితులయ్యారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వమే భారత రాజ్యాంగం అన్నారు.

అన్ని వర్గాల ప్రజలకూ భరోసా: టిడిపి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రానున్న టిడిపి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు పథకాలను అందించి భరోసా కల్పిస్తామని క్లస్టర్ ఇన్‌ఛార్జి గాలి జీవరత్నం నాయుడు పేర్కొన్నారు. గ్రామంలో ఆదివారం బాబు ష్యూరటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా రాబోయే టిడిపి ప్రభుత్వంలో మహాశక్తి, ఆడబిడ్డ నిధి, అన్నదాత, యువగళం, బీసిలకు రక్షణ చట్టం, పూర్ టు రిచ్ వంటి పథకాలలో లబ్ధిదారులకు ఏయే పథకాలు అందిస్తామన్న వివరాలతో ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ రావిళ్ల మాధవ నాయుడు, బూత్ ఇన్‌చార్జ్ ముని ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గోపి ఆచారి, భాస్కర్ రాజు, రామచంద్ర రాజు, కన్నన్, రవణమ్మ, చిట్టెమ్మ, ధనమ్మ, కాంచన, లక్ష్మమ్మ, మునెమ్మ పాల్గొన్నారు

గంజాయి రవాణా పట్టివేత

ఇద్దరు అరెస్ట్

పోలీసుల అదుపులో వున్న నిందితులు

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : ఆర్‌టిసి బస్సుల్లో గంజాయిని అక్రమంగా తరలి స్తుండగా ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని సెబ్ సిఐ విజయకుమార్ పేర్కొన్నారు. గూడూరు రెండో పట్టణ పరిధిలోని జానకిరాంపేట ప్రాంతంలోని సెబ్ కార్యాలయంలో అధికారులు ఆదివా రం విలేకరుల సమావేశం నిర్వహించి పట్టుకున్న గంజాయిని నిందితులతో పాటు మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సెబ్ సీఐ విజయకుమార్ మాట్లాడుతూచిల్లకూరు మండలంలోని బూదనం టోల్ ప్లాజా వద్ద తనిఖీలు చేస్తుండగా చెన్నై వైపు వెళ్లే వాహనాలను తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు 10 కేజీల గంజాయిని రాజమండ్రి నుండి చెన్నై కి వెళ్లే ఆర్టీసీ బస్సుల్లో అక్రమంగా తరలిస్తుండడాన్ని గుర్తించి పట్టుకు న్నామన్నారు. ఇద్దరు నిందితులు ఒడిశా రాష్టానికి చెందిన వారని తెలిపారు. వీరు ఒడిశా రాష్ట్రం లోని గజపతి జిల్లాలో లో గుర్తు తెలియని వ్యక్తి దగ్గర 10 వేల రూపాయలకు 10 కేజీలు కొనుగోలు చేసి అధిక మొత్తానికి వారు విక్రయిస్తుంటారని తెలిపారు. పట్టుబడ్డ నిందితులు సూర్య, హేమలత సహు అని పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ శేషమ్మ , సిబ్బంది కిరణ్ సింగ్, గౌస్ బాషా, రాంప్రసాద్, రమేష్, ఆనంద్ బాబు, రాఘవయ్య, ప్రసాద్, కృష్ణయ్య పాల్గొన్నారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : అసమానతలు రూపుమాపి అందరూ సమానంగా జీవిం చేందుకు భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో అనేక హక్కులు కల్పించారని ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వరప్రసాద్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, నాయకులు పూలమాలవేసి నివాళు లర్పిం చారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలా భిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాం గంలో సూచించిన నిర్దేశిత సూత్రా లను వైయస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో చిల్లకూరు జడ్పిటిసి మన్యం శ్రీనివాసు లు, నాయకులుబొమ్మిడి శ్రీనివాసు లు, కృష్ణారెడ్డి రాఘువరెడ్డి రవికుమార్ సుభాన్ పాల్గొన్నారు.


గూడూరులో

బుచ్చినాయుడు కండ్రిగ: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బియన్ కండ్రిగ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఉగ్గు మూడి గురునాథం (సంధ్య) ఆధ్వర్యంలో భారీ కేకు కట్ చేసి సంబ రాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా ఎంపిడిఓ నరసింహారావు హాజరయ్యారు. అంబేద్కర్ మండల ఎస్‌సి, ఎస్‌టి, గ్రామీణాభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు గెడి తొట్టి గురవయ్య, కార్యదర్శులు కత్తి ధర్మయ్య, నలుగురి రమణయ్య, అక్కరపాక శాంత కుమార్, బింగి దశకుమార్, ఎంపీటీసీలు నెల టురు రవి, కారని రమణయ్య, సర్పంచ్ దయాకర్, మల్లి కార్జున, మధు, నాగూర్, జగన్ మోహన్, సుబ్బయ్య, తిరు పాలయ్య, గోపి, ఆటో డ్రైవర్స్, దుకాణదారులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పుత్తూరు పట్టణంలోని అంబే ద్కర్ ట్రస్ట్ భవన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పూ లమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రజలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో సమానత్వం లభించేలా రాజ్యాంగం నిర్మింతమైం దన్నారు. ఈ కార్యక్ర మంలో సబ్ రిజిస్ట్రారు సుబ్రహ్మణ్యం, ట్రస్ట్ భవన్ కార్యదర్శి అప రంజి, కోశాధికారి కుప్ప య్య, దళిత హక్కుల పోరాట సమితి డి మహేష్, బాలమురుగన్, డాక్టర్ ధనపాల్, శంకరయ్య, మావిల్లయ్య, నాగేంద్ర, విజయ్ కుమార్, గురుస్వామి, ఏలుమలై , కైలాసం పాల్గొన్నారు.

బిఎన్ కండ్రిగలో

క్యాంపస్ : తిరుపతి డాక్టరు బిఆర్ అంబేద్కర్ గ్లోబల్ లా ఇనిస్టి ట్యూట్ లో 26 నవంబర్ 2023 ఆదివారం నాడు 74వ రాజ్యాంగ దినోత్సవ (న్యాయ దినోత్సవ) వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఛైర్మన్ ఆర్. తిప్పారెడ్డి ప్రారంభించగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన డా. ఎస్. వి. పుల్లారెడ్డి, డా. ఆనం సుబ్రహ్మణ్యం విచ్చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ మీద కళాశాల వారు నిర్వహించిన క్విజ్, వ్యాస రచన పోటీలలోని విజేతలకు ముఖ్య అతిథుల చేతి మీదుగా బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ జూలీ రాజ్యాంగ ప్రవేశికను విద్యార్థులకు చదివి వినిపిం చారు. ఈ కార్యక్రమం కళాశాల ఇన్ చార్జ్ ప్రిన్సిపాల్ డా. ఎ.అశ్వని ఆధ్వర్యంలో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది కార్యక్ర మాన్ని విజయవంతం చేయడంలో ముఖ్య భూమికను పోషించినట్లు కళాశాల ఛైర్మన్ ఆర్. తిప్పారెడ్డి ఒక పత్రిక సమావేశంలో పేర్కొన్నారు.

వెంకటగిరి రూరల్: బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పార్లమెంట్ లో అందించిన రోజు నవంబర్ 26వ తేదీ పురస్కరించుకుని వెంకటగిరి పట్టణంలో ఐదవ కౌన్సిలర్ నారి శేఖర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ పూలమాలు వేసి ఘనంగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువసేన నాయకులు ఉదయ భాస్కర్, పెద్దయ్య, నారు శేఖరు మాట్లాడుతూ రెండు సంవత్సరాలు ఎంతో కష్టపడి భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాలకు రాజ్యాంగం ఉపయోగపడే విధంగా రచించారని ఈ రాజ్యాంగం ఎస్సీ ఎస్టీ బీసీలకే కాక భారతదేశంలో ఉన్న ప్రతి పౌరునికి రాజ్యాంగం హక్కు కల్పించాలని తెలిపారు. కానీ ఈనాడు కొంతమంది స్వార్థంతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకే రాజ్యాంగం హక్కులు కల్పించి నట్లు మాట్లాడటం సబబు కాదని అన్నారు. ఈనాటి ప్రభుత్వాలు కార్మికులకు కల్పించిన హక్కులను కాలరాస్తున్నారని కనీస వేతన చట్టాన్ని అమలు చేయడంలో ఈ ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలిపారు. రాజ్యాంగంలో ఉన్న హక్కులను నిర్ణయం చేసే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటే ప్రజాస్వామ్యంలో ఉన్న ప్రజలు రోడ్డెక్కి ఆందోళన చేయక తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వ తీసుకుంటున నిర్ణయాలను అంబేద్కర్ వారసులుగా ఆయన ఆశయాలకు నెరవేర్చే విధంగా పోరాటం సాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సురేష్, బాబు, వెంకటేశ్వర్లు, రాజేష్, నారి సురేష్, రాజేంద్ర, వెంకటాద్రి పాల్గొన్నారు.

పుత్తూరులో

ఎస్వియు క్యాంపస్ లో

క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో న్యాయ శాఖ, సెట్విన్ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐదవ అదనపు జిల్లా న్యాయాధికారి జి. అన్వర్ బాషా, సెట్విన్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి డా. వి.మురళీ కృష్ణ హాజరయ్యారు. ముఖ్య అతిథిగా విసి ఆచార్య డి.భారతి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణం, అంబేద్కర్ ఆశయాలు మహిళల హక్కులు గురించి మాట్లాడారు. సెట్విన్ అధ్వర్యం లో నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య సీతా కుమారి, డా,మాధురీ పరదేశి, ఇందిరా ప్రియదర్శిని అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యా లయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప కులపతులు ఆచార్య రాణీ సదాశివమూర్తి , రిజిస్ట్రార్ డాక్టర్ ఏ.వి.రాధేశ్యామ్ అకాడమిక్ డీన్ గోలి శర్మ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్, కె హెచ్‌రాజేష్ కుమార్, డాక్టర్ భరత్ శేఖరాచార్యులు పాల్గొన్నారు.

తిరుపతి బ్యూరో: నేటి సమాజంలోని ప్రతిఒక్కరూ భారత రాజ్యాంగం పట్ల అవగాహనను పెంపొందించుకోవాల్సిన అవసరం వుందని ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (టెక్నికల్, హెచ్‌ఆర్‌డి) ఎన్‌వివిఎస్ సుబ్బరాజు పేర్కొన్నారు. తిరుపతిలోని ఎపిఎస్పి డిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణాదేవి, వై.లక్ష్మీ నరసయ్య, కెఆర్ఎస్.ధర్మజ్ఞాని, కె.గురవయ్య పాల్గొన్నారు.

ఏర్పేడు లో గడపగడపకు జనసేన

ప్రజాశక్తి -ఏర్పేడు : జనసేన శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి వినూత కోటా ఆదేశాల మేరకు ఆదివారం ఏర్పేడు మండలం పాతవీరాపురంలో జనసేన మండల నాయకులు, జన సైనికులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఏర్పేడు మండల ఇన్‌ఛార్జి కిరణ్ రామ్ శెట్టి ఆధ్వర్యంలో వెంకట ముని అధ్యక్షతన ఇంటింటికి ప్రచారం నిర్వహించి రానున్న ఎన్నికల్లో జనసేనని ఆదరించాలని కోరారు. వైసీపీ చేస్తున్న అవినీతి, దోపిడీ లను ఇంటింటికి వివరించారు. పథకాల పేరుతో ప్రజలను దోపిడీ చేస్తున్న విధానాన్ని వివరించారు. అయితే ఆ గ్రామ ప్రజలు ప్రధాన రహదారి కాలువ, మురికి కాలువలు, తాగునీటిలో ఫ్లోరిన్, డిజిటల్ గ్రంథాలయం, పాతవిరాపురం నుండి గాండ్ల అగ్రహారం, కొత్తవీరాపురానికి వెళ్లే రహదారులను బాగు చేయాలని కోరారు. ఈ సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల అధ్యక్షులు కిరణ్ రామ్ శెట్టి, మండల నాయకులు వెంకటరమణ,సురేంద్ర, యువరాజ్, వంశి మరియు పంచాయతీ నాయకులు ఉదయ్,నాగరాజు, శేషాద్రి, ప్రకాష్, సాయి, వెంకట ముని, జన సైనికులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం పట్ల అవగాహన అవసరం

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: భారతీయులందరూ రాజ్యాంగం విలువలను ఆచరించాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత కోరారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆదివారం జరిగిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ ఈరోజు భారత రాజ్యాంగం ఆమోదించబడిన దినంగా మనం పాటిస్తు న్నామని, నేడు అందరం స్వేచ్ఛగా జీవనం సాగిస్తు న్నామంటే అది మన భారత రాజ్యాంగం ఆమోదించడం వల్లనేనన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

పేదల పక్షాన ఎర్రజెండా: సిపిఎం

ప్రజాశక్తి - ఓజిలి : పేదల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై పోరాడేది సిపిఎం అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శివకవి ముకుంద, చాపల వెంకటేశ్వర్లు, వడ్డిపల్లి చెంగయ్య పేర్కొ న్నారు. మండల పరిధిలోని మాచవరంలో సిపిఎం ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1980లో 60 మందికి మాచవరం గ్రామంలో పేదలకు భూమి పట్టాలు పంపిణీ చేశారని. నాటి నుండి రైతులు సాగు చేసుకుంటున్న తరుణంలో అధికార పార్టీ నాయకులు, పోలీసు యంత్రాంగం, రెవెన్యూ అధికారులతో దళితులు సాగు చేసుకుంటున్న పంటలపై జెసిబిలతో ధ్వంసం చేయడం దారుణమైన చర్య అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి 98 శాతం హామీలను అమలు చేశామని సమస్యలన్నీ పరిష్కారం చేశామని గొప్పగా చెప్పుకోవడం విడ్డూరం ఉందన్నారు. జగనన్నకి చెబుదాం కార్యక్రమం ద్వారా పేదలు సాగు భూములకు శాశ్వత హక్కు కల్పించాలని పోరాడుతుంటే జగనన్న చెవికి వినపడడం లేదా?' అని ఎద్దేవా చేశారు. ఓజిలి మండలంలో భూస్వాముల చేతిలో వందల ఎకరాలు ప్రభుత్వ భూములు ఆక్రమించి సాగు చేసుకుంటున్నా రెవెన్యూ అధికారు లకి కనబడటం లేదా ?' అని ప్రశ్నించారు. భూస్వాములకి రెవెన్యూ అధికారులు ఊడిగం చేస్తున్నారా? 'అని దుయ్య బట్టారు. ఇకనైనా పాలకపక్షం పేదలు సాగు చేసుకుంటున్న భూములకు శాశ్వత భూహక్కు కల్పించి పేదల అభివృద్ధికి దోహదపడాలని అది జరగని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భూ పోరాటం చేస్తామని పేదలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టయ్య, గురువయ్య కిష్టయ్య, ఏడుకొండలు మునిరాజా, విశ్వనాథ్ పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు

స్థానిక సమస్యలపై స్పందించండి: పులివర్తి నాని

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామ పంచాయతీ తుడా క్వార్టర్స్ లో నెలకొన్న వీధిలైట్లు, తాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్యలపై నియోజకవర్గ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, స్థానిక పంచాయతీ పాలకులు స్పందించాలని టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని డిమాండ్ చేశారు. మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని కార్యక్రమంలో భాగంగా ఆదివారం తుడా క్వార్టర్స్ లో పర్యటించారు. స్థానికంగా ప్రజలు దీర్ఘకాలిక సమస్యలతో సతమతమవుతున్నా పాలకులకు ఏమాత్రం పట్టకపోవడం గర్హనీయమన్నారు. ఉమ్మడి శెట్టిపల్లె పంచాయతీకి సంబంధించి ఇంటి పట్టాలు, స్థానిక సమస్యలపై ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆరు మాసాల్లోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి తిరుమల నగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు గోవిందరాజులు, కార్యదర్శి చెన్నరాయప్ప, టిడిపి తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ టీడీపీ అధ్యక్షులు ఈశ్వరయ్య, అజీస్ భాష, మహేశ్వరి, అనసూయ, గల్లా సుధాకర్, కిషోర్, డిల్లిబాబు, గుణశేఖర్, యుగంధర్, గంటా వెంకటకృష్ణ, ప్రభాకర్, హరి, జ్యోతికృష్ణ, రాధాకృష్ణ, జనార్ధన్, రాంజీ, గంగాధరం, విజయ్, సూరి పాల్గొన్నారు.

బిసి సంక్షేమ సంఘం సభను విజయవంతం చేద్దాం: నాగరాజు గౌడ్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): నేడు ప్రకాశం జిల్లా కందుకూరులో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగే సభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు నాగరాజు గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లా నుండి దాదాపు వెయ్యి మంది వెనుకబడిన తరగతులకు చెందిన వారు కందుకూరు సభకు పయనమ వుతున్నారన్నారు. దశాబ్దాల కాలంగా బీసీలను అణగదొక్కే ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయని, చట్టసభల్లో బీసీల వాణి వినిపించడానికి సన్నద్ధమవు తున్నామన్నారు. మహిళా బిల్లులో బీసీల వాటా, బీసీ జనగణన, ఇటీవల కాలంలో బీసీలపై దాడులు అంశాలే లక్ష్యంగా సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన రామ్ కుమార్ నాడార్ కు నియామక పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా కార్యదర్శి సోమశేఖర ఆచారి, మధు మార్గాచారి, వాసుకుమార్ గౌడ్ పాల్గొన్నారు.

బాబుతోనే భవిష్యత్తు: టిడిపి

ప్రజాశక్తి-తొట్టంబేడు: చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ దొరుకుతుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు అన్నారు. మండలంలోని చిట్టత్తూరు గ్రామపంచాయతీలో ఆదివారం బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీని నిర్వహించారు. చలపతి నాయుడు మాట్లాడుతూ టిడిపి, జనసేన నాయకులు జగన్ ప్రభుత్వ అవినీతిని, అన్యాయాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని సూచించారు. టీడీపీ, జనసేనల ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఇప్పటికే రాష్ట్రం రావణ కాష్టంలా మారిందని, రామరాజ్యంగా మార్చే విధంగా మనం కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు, యూనిట్ ఇన్‌చార్జి బాలాజీ రెడ్డి, వేణు రెడ్డి, బాబు రెడ్డి, ప్రతాప్, బుచ్చిరెడ్డి, మణి, గీతమ్మ, సుజాత, భారతమ్మ పాల్గొన్నారు.

దళితులకు రక్షణ ఏదీ?

-ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు టి మురళి

ప్రజాశక్తి -కోట : రాష్ట్రంలో దళితులపై యథేచ్ఛగా దాడులు జరుగుతున్నాయని, వారికి రక్షణ లేకుండా పోయిందని టీడీపీ ఎస్సీసెల్ మండలాధ్యక్షులు తిరుమూరు మురళి ధ్వజమెత్తారు. ఆదివారం కోట కార్ స్టాండ్ వద్ద భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మండలంలోని పలువురు టీడీపీ నాయకులు దళిత సంఖరావం సదస్సు కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం టీడీపీ నాయకులు మాట్లాడుతూ దళిత మహిళలపై వేధింపులు, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. దళితుల సంక్షేమానికి ఉపయోగించాల్సిన ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను కూడా పక్కదారి పట్టిస్తున్నా రన్నారు. రాష్ట్రంలోని దళితులందరినీ చైతన్యవంతులు చేసి ఏకతాటిపైకి తీసుకువస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ-జనసేన కూటమిని గెలిపించి చంద్రబాబును సీఎంగా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు టీడీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తిరుమూరు మురళి, కుంచం దయాకర్ మగ్రి పోలయ్య, కోట ఎంపీటీసీ దారా సురేష్, కోట ఉపాధ్యక్షులు మగ్రి అనిల్, తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఇన్నమాల అనోక్, గూడూరు నియోజకవర్గ టీ ఎన్టీయూసీ వాటంబేటీ. చెంగల్ రావు, నియోజకవర్గం అధికార ప్రతినిధి నాగార్జున, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పెంచలయ్య, కొత్తపాలెం ఎంపీటీసీ నారాయణ,పిండి వెంకటకృష్ణయ్య పాల్గొన్నారు.

కోటలో నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు

తిరుపతి అభివృద్ధే ధ్యేయం..

భూపిరాట్టి మార్గం ప్రారంభోత్సవంలో టీటీడీ ఛైర్మన్

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: తిరుపతి అభివృద్దే తమ ఆశయంగా ముందుకు సాగుతామని, ప్రజాభివృద్ధి విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని టీటీడీ ఛైర్మన్, తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతి నగరంలోని తిలక్ రోడ్డు నుండి జబ్బార్ లే అవుట్ జంక్షన్ మీదుగా నూతనంగా నిర్మించిన భూపిరాట్టి రహదారిని ఆదివారం ప్రారంభించారు. టీటీడీ ఛైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కాగా, పెద్ద జీయంగార్, చిన జీయంగార్ చేతుల మీదుగా, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్, ముద్రనారాయణలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ రామానుజాచార్యుల వారి తల్లి అయిన భూపిరాట్టి పేరు మీదుగా ఈ నూతన రహదారికి పేరు పెట్టామన్నారు. తిరుపతి అభివద్ధికి పాటుపడుతున్న తమపై ఎన్ని విమర్శలు చేసినా వెనుకడుగు వేయమని, దేశంలోనే తిరుపతి ఖ్యాతిని మరింత విస్తరించేందుకు శ్రమిస్తూనే వుంటామన్నారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ రూ.116 లక్షలతో తిలక్ రోడ్డు నుండి తాతయ్యగుంట గంగమ్మ గుడి వైపుగా జబ్బార్ లే అవుట్ జంక్షన్ వరకు నిర్మించిన భూపిరాట్టి నూతన రహదారిని ప్రారంభించామన్నారు. తిరుపతి ప్రజల సౌకర్యార్థం మరిన్ని అభివృద్ధి పనులు త్వరలో చేపడుతామన్నారు. డిప్యూటీ మేయర్ భూమన అభిన య్ రెడ్డి మా ట్లాడుతూ తిరు పతి ప్రజల అభివృద్దే ప్రధాన అజెండగా ముందుకు వెళుతున్నామని, అభివృద్ధిని అడ్డుకునే వారికి ప్రజలే బుద్ధిచెబుతారని, తమ కౌన్సిల్ మొత్తం నగరాభివృద్ధికి నిరంతరం పాటుపడుతూనే వుంటుం దన్నారు. కార్పొరేటర్ తాజీన్ వంశీ, కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, తిరుపతి ముని రామిరెడ్డి, నరసింహాచారి, తాళ్ళూరి రత్నకుమారి, దూది శివా, కాంట్రాక్టర్ ఈశ్వర్ పాల్గొన్నారు.

ఆచార్య సుందరవల్లి బాధ్యతల స్వీకరణ

ఎస్వియు విసిగా బాధ్యతలు చేపడుతున్న ఆచార్య జిఎం సుందరవల్లి

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయ ఉపకుల పతిగా వున్న ఆచార్య రాజారెడ్డి ఉద్యోగ కాలం 24 వ తేదీ సాయం త్రంతో ముగి యడంతో వారి స్థానంలో ఇన్‌ఛార్జి ఉపకులపతిగా ఆచార్య జిఎం సుందరవల్లి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఉపకులపతిగా ఉన్న ఆమెకు ఇన్‌ఛార్జి ఉపకులపతిగా బాధ్యతలు అప్పగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిన్న సాయంత్రం నిర్ణయం తీసుకోవడం తెలిసిన విషయమే. ఆచార్య సుందరవల్లి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి, ఆంగ్లశాఖలో ఆచార్యులుగా, విద్యార్థినుల హాస్టల్ వార్డెన్‌గా , రెక్టార్‌గా పదవీ బాధ్యతలు నిర్వహించారు. ఇన్‌ఛార్జి ఉపకులపతికి ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్ వారికి స్వాగతం పలికారు. ఎస్వియు పాలకమండలి సభ్యులు ,వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ , డీన్లు, బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు ,విద్యార్థులు ఉపకులపతి ని అభినందించారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రారెడ్డి , వివిధ విభాగాలకు చెందిన ఆచార్యులు ,బోధనేతర సిబ్బంది ఉపకులపతి వారి వెంట శ్రీ వేంకటేశ్వర విద్యాలయానికి వచ్చారు.

ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం..

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల సంక్షేమం లక్ష్యంగా మల్టీపర్పస్ హెల్త్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్స్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ పనిచేస్తోందని ఛైర్మన్ పి. పురుషోత్తం రెడ్డి అన్నారు. ఆదివారం తిరుపతి నగర పరిధిలోని యూత్ హాస్టల్ వేదికగా జిల్లాల విభజన అనంతరం తిరుపతి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తిరుపతి జిల్లా అధ్యక్షులుగా మద్దూరు నరసింహ ప్రసాద్, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ గా జంపాల రత్నాకర్ రావు, ప్రధాన కార్యదర్శిగా సూరప రాజు కృష్ణంరాజు, కోశాధికారిగా కరణం రమేష్ బాబు, ఉపాధ్యక్షులుగా వెంకటేశులు, సంయుక్త కార్యదర్శిగా నాగార్జునసాగర్, సామాజిక మాధ్యమ కార్యదర్శిగా బాలసుబ్ర మణ్యంతో పాటూ 27 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి కె శివయ్య తెలిపారు.

మత్స్య కారుల సమైక్య సంఘం ఎన్నిక

ప్రజాశక్తి-తడ: ఆంధ్ర తమిళనాడు మత్స్యకారుల సమైక్య సంఘం కొత్తగా 10 మందితో కూడిన ప్రజాప్రతినిధుల ను ఆదివారం ఎన్నుకున్నారు. ఆంధ్ర తమిళనాడుకు సంబంధించిన మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడానికి, అల్లర్లుజరగకుండా చిన్న చిన్న సమస్యల పరిష్కారంకు ఈ సంఘం నాయకులు మార్గదర్శకంగా వుం టుంది. సంఘం అధ్యక్షులుగా వాసు (ఆంధ్ర) , తమిళ నాడు అధ్యక్షులుగా మూర్తి, జనరల్ సెక్రెటరీ ఆంధ్రప్రదేశ్‌గా వాసు, శివలింగం జనరల్ సెక్రెటరీ తమిళనాడు, సుధాకర్ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్, వేణు వేద ముత్తు అధ్యక్షులు తమిళనాడును ఎన్నుకున్నారు. సంఘం ప్రతినిధులుగా శివకుమార్ జాయింట్ జనరల్ సెక్రెటరీ ఆంధ్ర ప్రదేశ్, ఆరయ్య జాయింట్ జనరల్ సెక్రటరీ ఆంధ్రప్రదేశ్, బాలు జాయింట్ జనరల్ సెక్రెటరీగా ఆంధ్రప్రదేశ్, రాజేంద్ర కోశాధికారిగా ఆంధ్రప్రదేశ్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తడ సర్పంచ్ ఆర్ముగం, గ్రామ మత్స్యకారులు పాల్గొన్నారు.

ఎన్‌బీకేఆర్‌లో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

ప్రజాశక్తి -కోట : ఎన్‌బీకేఆర్‌లో ఆదివారం పూర్వ విద్యార్థులు ఒకే చోట కలిశారు. 30 సంవత్సరాల తర్వాత ఒక్కసారిగా ఒకరిని ఒకరు కలుసుకోవడంతో ప్రేమ, అభిమానం, అనురాగం, ఆప్యాయతతో మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా కోట మండలంలోని విద్యానగర్ లో ఉన్న నేదురు మల్లి బాలకృష్ణారెడ్డి సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో 1992-1994 సంవత్సరంలో ఇంటర్మీడియట్ బైపీసీ చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశానికి పూర్వ గురువులైన అప్పటి మేనేజర్ రామ కృష్ణారెడ్డి, గణిత అధ్యాపకులు టి మధుసూదన్ రెడ్డి, ఫిజిక్స్ రాజగోపాల్ రెడ్డి, కృష్ణమోహన్,జువాలజీ అహ్మద్ ఖాన్, రమాదేవి,బోటని స్పృహలత, లైబ్రరీ సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు, ఉన్నత స్థాయి లో ఉన్న వాకాడు జడ్పిటిసి రౌతు రామకృష్ణ, కోట ఎంపిటిసి షేక్ మొహీన్ బాష, దొరవారిసత్రం మండలం మాజీ ఎంపిటిసి ఉదయ్ కుమార్, పలువురు ప్రభుత్వ ఉద్యోగంలో వున్న వారు ఉండడం విశేషం. మొట్టమొదట 30 సంవత్సరాల తర్వాత అందరూ కలిసి పరిచయం చేసుకుని గత స్మృతులను గుర్తు చేసుకుని కాసేపు ముచ్చటించుకున్నారు. అనంతరం గురువులను పూలమాల, శాలువాలుతో సత్కరించారు. విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. చివరిగా ఒకరి నొకరు ఆప్యాయతగా మాట్లాడుకుని కార్యక్రమం ముగించారు. ఈ కార్యక్ర మంలో పూర్వ విద్యార్థులు వాకాడు జడ్పిటిసి రౌతు రామకృష్ణ, కోట ఎంపిటిసి షేక్ మొహీన్ బాష, మాజీ ఎంపిటిసి ఉదయ్ కుమార్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుపతి అభివృద్ధి నిరోధకుడు భాను ప్రకాష్ : గోపియాదవ్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నగరాన్ని పారిశుధ్య నిర్వహణలో మెరుగుగా తీర్చిదిద్దడానికి టిటిడి సహకారంతో అభివృద్ధి చేయడానికి కార్యాచరణ చేస్తుంటే తిరుపతి నగర అభివృద్ధి నిరోధకుడుగా బిజెపి నేత భాను ప్రకాష్ రెడ్డి వ్యవహ రిస్తున్నారని తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ గుడి ఛైర్మన్ కట్టా గోపియాదవ్ అన్నారు. తిరుపతి పారిశుధ్య నిర్వహణ కు ఒక శాతం టీటీడీ నిధులు తీసుకురావడంపై గత వారం రోజులుగా జరుగుతున్న పరిణా మాలపై నగరపాలక సంస్థ కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వ ర్లు, నరసింహాచారి, శేఖర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులతో కలసి తిరుపతి ప్రెస్ క్లబ్ లో వేరు వేరుగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టా గోపి యాదవ్ మాట్లాడుతూ గతంలో అభివృద్ధిని అడ్డుకునే వారిని చండుడు అని సంబోధించే వారిని, ప్రస్తుతం తిరుపతి అభివృద్ధిని అడ్డు కుంటున్న భానుప్రకాష్ రెడ్డిని కూడా చండుడు అని పిలవక తప్పదన్నారు. కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీవారి భక్తులకు కేటాయించే గదులు, వారికి వితరణగా అందించే ప్రసాదాలపై కూడా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ వేస్తోందని, దీనిపై భానుప్రకాష్ రెడ్డి ఎందుకు స్పందించలేదన్నారు. భావిత రాలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్ర మాలు చేస్తుంటే ఇలా అవరోధంగా మారడం భానుప్రకాష్ కు మంచిది కాద న్నారు.

In The Court of the Xth Additional District Judge of Tirupati
O.E.P.No.1/2019, O.S.No.103/2019
EA/Claim Petition No. 8/2021
C.Rajendra ...Claim Petitioner
Vs
Gaddam Venkata Krishna Reddy & Others ...Respondents
Substute Service Notice to Respondents
R1) Gaddam Venkata Krishna Reddy S/o Nagireddy,
R2) K.Kavitha W/o Late K. Eswar Reddy
R3) Minor K.Bhavyasree D/o Late K.Eswar Reddy
R4) Minor K.Saikumar Reddy S/o Late K.Eswar Reddy No.3 & 4 are rep. by their mother/Natural Guardian 2nd Petitioner
No.1 to 4 are residing at D.No.19-6-49B, Flat No.9, YNR Enclave, STV Nagar, Tirupati
R5) K.Ramakrishna Reddy S/o Gangi Reddy, Agraharam Byepass Road, RC Road, Tirupati.
క్లయిమ్ పిటీషన్ దారుడు పై కోర్టు నందు ప్రతి వాదులపై క్లయిమ్ పిటీషన్ దాఖలు చేసియున్నారు. మీ యొక్క హాజరు నిమిత్తం కోర్టువారు తేది. **04.12.2023**న పగలు 10.30 గం॥లకు నేరులోగాని లేక వకీలు ద్వారా హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేది. **04.12.2023**
ఎం.జి.విజయకుమార్
క్లయిమ్ పిటీషనర్ తరపు న్యాయవాది, తిరుపతి